B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 247 | బుధవారం | 23-09-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి
ఘోర ప్రమాదం

ప్రమాదంపై రేవంత్ దిగ్భ్రాంతి

- ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘోర పమాదంపై రేవంత్ దిగ్భ్రాంతి 2
- ఆసుపత్రిలో ఏసీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి అత్యంత బాధాకరమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశం

ఆ థియేటర్‌లో సినిమా చూస్తా..
అనుమతివ్వండి

సీఎం రేవంత్ రెడ్డికి హీరో నాని విజ్ఞప్తి

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ప్రముఖ నటుడు నాని తన తదుపరి చిత్రం 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షోను ప్రేక్షకులతో కలిసి వీక్షించేందుకు అనుమతినివ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఆయన సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల ఒక థియేటర్‌లో అభిమానులతో కలిసి ఈ చిత్రాన్ని చూడాలని

దళితులు,ఆదివాసీ,గిరిజనుల
అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి



దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మన ప్రజాపక్షం,హైదరాబాద్

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి

సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందిస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధితులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్ లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో



'ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'..

2

ఐరాస వేదికగా ట్రంప్ సంచలన హెచ్చరిక

- ఐరాస వేదికగా ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- ఒప్పందం లేకుంటే నాశనం చేస్తామంటూ వ్యాఖ్య
- ఎన్నికల తర్వాత డీల్ కుదురుతుందని అంచనా
- ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని పిలుపు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా కీలక వ్యాఖ్యలు

మన ప్రజాపక్షం,అమెరికా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేసే అవకాశం ఉందంటూ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో మంగళవారం ప్రసంగించిన ట్రంప్.. ఇరాన్‌కు రెండు మార్గాలే ఉన్నాయని అన్నారు. అమెరికాతో ఒప్పందం చేసుకుని దేశాన్ని తిరిగి నిర్మించుకోవడం లేదా మరిన్న సైనిక చర్యలను ఎదుర్కోవడమని పేర్కొన్నారు."నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? వారికి మళ్లీ ప్రాణాలతో బయటపడే అవకాశం లేకుండా చేయాలా?" అని ట్రంప్ ప్రశ్నించారు. అయితే అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ కూడా అమెరికా ఎన్నికల ఫలితాల కోసం వేచి చూస్తోందని చెప్పారు.ఇరాన్‌కు అణ్వాయుధం దక్కకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడులు ఆపే వరకు, అణు

'వందేమాతరం పాడకపోతే...

సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

- వందేమాతరం పాడనంత మాత్రాన క్రిమినల్ చర్యలు కుదరవన్న సుప్రీంకోర్టు
- మతపరమైన, మనస్సాక్షికి సంబంధించిన అభ్యంతరాలకు రక్షణ
- జాతీయ గీతంగా వందేమాతరం హోదాను ప్రశ్నించలేమని స్పష్టీకరణ
- గాయకుడు టీఎం కృష్ణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు



2

మన ప్రజాపక్షం,ఢిల్లీ

వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరమైన విశ్వాసాలు లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఎవరైనా

దిగొచ్చిన చమురు ధరలు

అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్..

హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధమన్న ఇరాన్
అమెరికా సైనిక ఒత్తిడి తగ్గించాలని షరతు
పోర్టుల దిగ్బంధనం ఎత్తివేయాలని డిమాండ్
మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ప్రతిపాదన
చమురు ధరలు 99 డాలర్ల దిగువకు పతనం

మన ప్రజాపక్షం,ఇరాన్

2



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది.

3 రోజుల పాటు అతి భారీ వర్షాలు

రాగల 12 గంటల్లో తీవ్ర వాయుగుండం
తెలంగాణలో 3 రోజుల పాటు అతి భారీ వర్షాలు

మన ప్రజాపక్షం,హైదరాబాద్



2

తెలంగాణ వ్యాప్తంగా రేపు, ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈరోజు 8 జిల్లాలకు అతి భారీ వర్షాలున్నట్లు వెల్లడించింది.వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.నిన్న 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచనలున్నాయని తెలిపింది.నిన్న పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు అతి భారీ వర్ష సూచనలున్నాయని చెప్పింది.

ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ ఉమ్మడి మహబూబ్‌నగర్ మినహా మిగతా జిల్లాలకు భారీ వర్ష సూచనలున్నాయి. వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఎల్లో

చర్చలు విఫలం..

2 5 రోజులు బ్యాంకులు బంద్!



దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు సంఘాల పిలుపు
సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె
శని, ఆదివారాలతో కలిపి మొత్తం ఐదు రోజులు బ్యాంకులు బంద్
వారానికి 5 రోజుల పని ప్రధాన డిమాండ్‌గా ఉన్న యూనియన్లు
లావాదేవీలు ముందుగానే పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచన

ఏం తేల్చారో చెప్పండి

మీరు వెళ్లి 5 రోజులు డ్రామాలు చేశారు:జగదీష్ రెడ్డి

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్



రైతులకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం నేరపూరిత చర్యకు పాల్పడిందని, తాము ప్రశ్నిస్తోంటే సమస్యలు పక్కదారి పట్టించేందుకు సర్కస్ చేస్తున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు నేరస్తుల తరహాలో ప్లాన్ చేసుకొని దాడులకు

కాంగ్రెస్ నేతలు నేరస్తుల తరహాలో ప్లాన్ చేసుకొని దాడులకు వెళ్తున్నారని, అనుమతి లేకుండా ఒకరి ఆస్తుల్లోకి వెళ్లకూడదన్న సంగతి కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు తెలియదా అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు.

జూరాలకు నీళ్లివ్వండి..

కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్



2

- జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్
- నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం
- బెంగళూరులో శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల భేటీ
- విడతల వారీగా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి
- జూరాల నీటి కోసం రైతుల ఆందోళన

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల

‘వందేమాతరం

పాడకపోతే...

మొదటి పేజీ తరువాయి

ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ సర్యులర్‌ను, అలాగే జాతీయ చిహ్నాలను అవమానించకుండా నిరోధించే చట్టం–2026 సవరణను టీఎం కృష్ణ సవాల్ చేశారు. గీతంలోని చివరి నాలుగు చరణాలలో హిందూ దేవతల ప్రస్తావన ఉండటం రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తికి, మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, “వందేమాతరం సుదీర్ఘ కాలంగా జాతీయ గీతంగా కొనసాగుతోంది, దాని హోదాను మేము ప్రశ్నించలేము” అని వ్యాఖ్యానించింది. అయితే, ఆర్టికల్స్ 25, 26 ప్రకారం మత విశ్వాసాలు లేదా వ్యక్తిగత విచక్షణ కారణంగా ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి అభ్యంతరం వ్యక్తం చేస్తే, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. వ్యక్తులు తమ ఇష్టానుసారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చరణాలను పాడవచ్చని లేదా అస్సలు పాడకుండా ఉండవచ్చని కోర్టు అభిప్రాయపడింది.1986 నాటి చరిత్రాత్మక బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో, మత విశ్వాసాల కారణంగా జాతీయ గీతాన్ని పాడలేమని కోరిన జెహోవా సాక్షుల విభాగానికి చెందిన విద్యార్థులకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. ప్రాథమిక హక్కులను ప్రాథమిక విధులు అధిగమించలేవని ఆ తీర్పు స్పష్టం చేసిందని పేర్కొంది. ప్రస్తుత పిటిషన్‌లో కేవలం క్రిమినల్ చర్యలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే పరిశీలిస్తామని, గీతంలోని సాహిత్యంపై లేదా దాని అధికారిక హోదాపై ఎటువంటి తీర్పు ఇవ్వబోమని న్యాయస్థానం వెల్లడించింది.

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి

ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ వార్డులో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు. ఏసీలో చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడు సంభవించి వార్డులో ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో చికిత్స పొందుతున్న ఇద్దరు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరమని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరణించిన చిన్నారుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఘటన తీవ్రత తెలిసిన వెంటనే ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి... ప్రమాదంలో గాయపడిన, దట్టమైన పొగవల్ల ఊపిరాడక అస్వస్థతకు గురైన మిగిలిన పసికందులకు అత్యున్నత స్థాయి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర సాంకేతిక విచారణ జరిపి తక్షణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఇటువంటి అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రతా చర్యలను తక్షణమే పటిష్టం చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

3 రోజుల పాటు

అతి భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేసింది. రాగల 12 గంటల్లో వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని, దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు 8 జిల్లాలకు అత్యంత భారీ, 9 జిల్లాలకు అతి భారీ, మిగిలిన అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని స్పష్టం చేసింది.

ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్

ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురిసే పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, జనగామ, సూర్యాపేట, నల్గొండ జిల్లలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

మిగిలిన అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు

ఈ నెల 24న రాష్ట్రంలోని 10 జిల్లాలకు అత్యంత భారీ, 10 జిల్లాలకు అతి భారీ, మిగిలిన అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అత్యంత భారీ వర్షాలతో కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, కరీంనగర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు

ఈరోజు అతి భారీ వర్షాలతో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జనగామ, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

‘ఇరాన్‌ను నాశనం చేసేయాలా?’..

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాన్ని విడిచిపెట్టే వరకు, ఉగ్రవాదానికి మద్దతు నిలిపే వరకు ఆ దేశాన్ని పూర్తిగా ఆర్థికంగా ఒంటరిగా చేయాలని ఇతర దేశాలను కోరారు.ఇరాన్‌తో జరిగిన ఘర్షణల్లో తమ సైనిక చర్యలు ఆ దేశ నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలు, క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే అమెరికా వద్ద ఆయుధాల కొరత లేదని చెప్పారు. కొత్తగా 18 ఆయుధాల తయారీ కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.గాజా యుద్ధంపైనా ట్రంప్ మాట్లాడారు. యుద్ధాన్ని ముగించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, బందీల విడుదలకు కృషి చేసిందని చెప్పారు. తన 20 పాయింట్ల గాజా శాంతి ప్రణాళికకు ఐరాస భద్రతా మండలి మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంపైనా ట్రంప్ స్పందించారు. ఇరు దేశాల నేతలతో అమెరికా సన్నిహితంగా చర్చలు జరుపుతోందని.. ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా విమర్శలు చేసిన ట్రంప్.. కృత్రిమ మేధ నియంత్రణకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయత్నాలను కూడా వ్యతిరేకించారు.

జూరాలకు నీళ్లివ్వండి..

మొదటి పేజీ తరువాయి

నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు.జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు.జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

దిగొచ్చిన చమురు ధరలు

మొదటి పేజీ తరువాయి

మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం.అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు.హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది.హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి.

ఆ థియేటర్‌లో సినిమా చూస్తా..

అనుమతివ్వండి

మొదటి పేజీ తరువాయి

ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అభ్యర్థనపై నాని ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ, “ప్రేక్షకుల కోసం తీసిన సినిమాను వారితో కలిసే ఆస్వాదించాలనుకుంటున్నాను. వారి ప్రతిస్పందనలను ప్రత్యక్షంగా చూడటం నటుడిగా నాకు ఎంతో సంతృప్తినిస్తుంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో సినిమా చూడటం ఒక ప్రత్యేకమైన అనుభవం” అని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన సందర్భంగా ప్రభుత్వం సూచించిన అన్ని నిబంధనలను, భద్రతా ప్రమాణాలను పాటిస్తామని హామీ ఇస్తూ, తన విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని కథనాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ది ప్యారడైజ్’ ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 24న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. దీనికి ఒక రోజు ముందుగా, అంటే సెప్టెంబర్ 23న ప్రత్యేక ప్రీమియర్ ప్రదర్శనను ప్లాన్ చేశారు. కాగా, ఈ చిత్రానికి టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే అనుమతి మంజూరు చేయడం గమనార్హం.

దళితులు,ఆదివాసీ,గిరిజనుల

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదని, పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించాలని సీఎం కోరారు. రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందమని, ఈ ప్రభుత్వం మీది మీ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.

ఏం తేల్చారో చెప్పండి

మొదటి పేజీరువాయి

వెళ్తున్నారని, అనుమతి లేకుండా ఒకరి ఆస్తుల్లోకి వెళ్లకూడదన్న సంగతి కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల పర్యటనకు ఏర్పాట్లు, ఖర్చు ఎవరు చేశారని, ప్రభుత్వ ఖర్చు ఎంత అని నిలదీశారు. ఈ వ్యవహారం వెనక ముఖ్యమంత్రి ఉన్నారా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

బస్సు దిగగానే కాంగ్రెస్ నేతలకు భయం వ్యక్తుల భూముల్లోకి వెళ్లి విచారణ చేసే హక్కు ఎవరికైనా ఉంటుందా? రేపు వారి ఇళ్లల్లోకి ఎవరైనా వెళ్తే ఏం సమాధానం చెబుతారని జగదీష్ రెడ్డి నిలదీశారు. విచారణకు వెళ్తే అధికారులు వెళ్లాలి కానీ, ఐదు రోజులు డ్రామాలు చేసి కాంగ్రెస్ నేతలు ఏం సాధించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడేది అబద్ధమని తేలిపోయిందని, తాను అఫిడవిట్?లో చెప్పింది నిజమని చెప్పినందుకు వారికి ధన్యవాదాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్న సమాచారం వారికే వచ్చిందని, ఎందుకు తిరుగుతున్నామని కాంగ్రెస్ నేతలే అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సీసీ కెమెరాలు ఉండడాన్ని తప్పు పట్టేవారు, భయపడేది నేర స్వభావం ఉన్న వారు మాత్రమే అన్న ఆయన అక్కడున్న సీసీ కెమెరాలు చూసి బస్సు దిగగానే కాంగ్రెస్ నేతలకు భయం ఎందుకని ప్రశ్నించారు.

నీరు, కరెంట్ అందించి పంటలు కాపాడాలి ఒక సామాన్య రైతుకు ఉన్న జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదా అని ఎద్దేవా చేశారు. ఓటు వేసిన ప్రజల పొలాలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ నేతలు అక్కడకు వెళ్లి వారి కష్టాలు చూడాలని మాజీమంత్రి హితువు పలికారు. భూ భారతితో లక్షలాది మంది ఇబ్బందులు పడుతున్నారన్న ఆయన తెలంగాణకు కాంగ్రెస్ దెయ్యం పట్టిందని విమర్శించారు. ఎల్?నినో వల్ల కాదు కాంగ్రెస్ వైఫల్యం వల్ల ఇబ్బందులు అని అన్నారు. కరెంట్, నీళ్లు లేక ఎండుతున్న పొలాలను చూసేందుకు పోలీసులు లేకుండా తాము వెళ్తున్నామని, ఇప్పటికైనా ప్రాజెక్టుల ద్వారా నీరు, కరెంట్ అందించి పంటలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంట్, నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, అసలు సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు.




చర్చలు విఫలం..

5 రోజులు బ్యాంకులు బంద్!

మొదటి పేజీ తరువాయి



దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి.వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఖమ్మం,మన ప్రజాపక్షం:
తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లాలోని 21 మండలాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు సమావేశానికి హాజరై నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా ఎల్లంపల్లి యాదగిరి,జిల్లా అధ్యక్షులుగా దొండ దుర్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.డి. రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్.కె. జానీ మియా, కోశాధికారిగా గుమ్మడి పల్లి సంతోష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం సాధించేందుకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. డీలర్ల సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడుతామని పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు తెలిపారు.

నేడు మున్సిపల్ కార్యాలయంలో మెగా ఆయుష్ వైద్య శిబిరం

జనగామ, మన ప్రజాపక్షం:
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, బుధవారం (సెప్టెంబర్ 23న) జనగామ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మెగా ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయుష్ అధికారి డా. మమత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరంలో ఆయుర్వేద, హోమియో, యునాని, యోగా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.కావున జిల్లా ప్రజలందరూ ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

అచ్చంపేట, మన ప్రజాపక్షం :
అచ్చంపేట నియోజకవర్గంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సారధ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ సంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల, జననాట్యం మండలి గద్దర్ సహచరుడు సంజీవ్ లాంటి ప్రముఖ వక్తలు చేతుల మీదుగా ఈ నెల 25,శుక్రవారం రోజు నాడు విగ్రహాన్ని ఆవిష్కరణ జరుగుతుంది. గద్దర్ ప్రజల గురించి ఆలోచించే ప్రజా మనిషి, కవులు- కళాకారులు, మేధావులు రాజకీయ నేతలు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు,అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అమరవీరుల స్తూపం దగ్గర భారీ సభ ఏర్పాటు ఉంటుంది అందరూ హాజరై విజయవంతం చేయగలరని పలువురు ప్రముఖులు కోరారు.ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ జక్కగోపాల్, కో-కన్వీనర్ పాతుకుల శ్రీశైలం, జక్కబాలకిష్టయ్య,కాశన్న యాదవ్, వాకట్టి వినోద్ కుమార్, ఉల్పర శ్రీరాములు, పంబలి బాలయ్య, చెవ్వపండు,మహబూబ్ అలీ, భానుప్రసాద్,విజయ మోహన్ , శ్రీనివాస్, కాశీం, ఎండి.గౌస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సూచనలను పరిశీలించి సాధ్యమైన మేరకు పరిష్కారం చూపాలి

మేడిపూర్ చెరువుకు కేఎల్ఐ నీటి తరలింపుకు అవసరమైన భూసేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్
అధికారులకు ఆదేశాలు





నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం మేడిపూర్ గ్రామ శివారులో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ)లో భాగంగా 28వ ప్యాకేజీ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నుండి మేడిపూర్ చెరువుకు సాగునీటి అవసరాలకు కావలసిన నీటిని కాలువ ద్వారా తరలించేందుకు కావలసిన భూసేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం క్షేత్రస్థాయిలో అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు.కేఎల్ఐ 28వ ప్యాకేజీలో భాగంగా ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి మేడిపూర్ చెరువుకు సాగునీటిని తరలించేందుకు ప్రతిపాదించిన మార్గాన్ని కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సుమారు ఒక కిలోమీటర్ మేర కాలువ ద్వారా నీటిని చెరువుకు తరలించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇప్పటికే అధికారులు నిర్వహించిన సర్వేకు సంబంధించిన మ్యాప్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతిపాదిత కాలువ మార్గం, భూసేకరణకు అవసరమైన భూమి వివరాలు, చెరువుకు నీటిని తరలించే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భూసేకరణకు సంబంధించి రైతులకు ఎదురయ్యే సమస్యలు, ప్రతిపాదిత మార్గం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా మేడిపూర్ గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు.ప్రతిపాదిత కాలువ నిర్మాణం వల్ల వ్యవసాయ భూములకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున, కాలువకు బదులుగా పైపులైన్ ద్వారా నీటిని మేడిపూర్ చెరువుకు తరలించే అవకాశాన్ని పరిశీలించాలని రైతులు కలెక్టర్‌ను కోరారు.రైతులు చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. సాంకేతికంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన పరిష్కారం కనుగొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మేడిపూర్ గ్రామ ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువును నీటితో నింపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువులోకి నీటిని తరలించిన అనంతరం అక్కడి నుండి నీటిని సమీపంలోని దుందుభి వాగులోకి తరలించేందుకు అనువైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.చెరువుకు నీటిని తరలించే విధానం, నీటి ప్రవాహం, భవిష్యత్తులో చెరువు నీటిని వినియోగించుకునే విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలకు సాగునీరు, తాగునీటి అవసరాలు తీరేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మేడిపూర్ చెరువు పరిసర ప్రాంతాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువు సమీపంలో అనుమతులు లేకుండా మట్టిని చదును చేసిన ప్రాంతాన్ని గుర్తించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చెరువు సమీపంలో అనధికారికంగా మట్టిని చదును చేసిన ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు.చెరువు శిఖం భూములు, పరిసర ప్రాంతాలు ఆక్రమణలకు గురికాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చెరువు భూములను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ ప్రజలకు, రైతులకు ఉపయోగపడే సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేఎల్ఐ పథకం ద్వారా అందుబాటులోకి వచ్చే నీటిని మేడిపూర్ గ్రామంతో పాటు ఇతర గ్రామాల అవసరాలకు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సాంకేతిక, పరిపాలనా అంశాలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కేఎల్ఐ భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్, గ్రామ సర్పంచ్ మల్లేష్, గ్రామ పెద్దలు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

రవాణా శాఖ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రికార్డులు,సిబ్బంది హాజరు పరిశీలన
దరఖాస్తుదారులతో నేరుగా వివరాల సేకరణ





నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా మల్కాపూర్ గేట్ సమీపంలో ఉన్న జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ అక్కడి పరిపాలనా వ్యవహారాలు, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ సందర్శించి, ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు, దరఖాస్తుల వివరాలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించారు.సిబ్బంది విధులకు సకాలంలో హాజరై, సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను అనవసరంగా వేచి ఉండేలా చేయకుండా, వారి దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయానికి వచ్చిన ఓ దరఖాస్తుదారుడితో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న తేదీ,దరఖాస్తు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, రుసుముల చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు.ఆన్‌లైన్‌లో నిర్దేశించిన దరఖాస్తు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నారా? అదనంగా ఎలాంటి డబ్బులు చెల్లించాల్సి వస్తుందా? దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయింది?దరఖాస్తు ప్రక్రియలో అధికారులు లేదా సిబ్బంది నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? వంటి అంశాలను దరఖాస్తుదారుడిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి, సేవలను సులభతరం చేయాలని పేర్కొన్నారు.రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల పనితీరు ప్రజలకు అందించే సేవల ఆధారంగానే అంచనా వేయబడుతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, సిబ్బంది హాజరు, ప్రజలకు సేవలందించే విధానం వంటి అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపంలో ఉచిత వైద్య శిబిరం

సుమారు 200 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ





ఖమ్మం,మన ప్రజాపక్షం:ఖమ్మం నగరంలోని 56వ డివిజన్ వేణుగోపాల్ నగర్-1, వినాయక ఉత్సవ మండపం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని చల్లగుండ్ల సాయి తేజ, టీమ్ హయగ్రీవ మరియు పి.నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్ సహకారంతో ఈ మెడికల్ క్యాంపు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో భాగంగా అక్కడి ప్రజలకు వైద్యులు, (బిపి, షుగర్, కంటి పరీక్ష, దంత పరీక్ష మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీమ్ హయగ్రీవ వారు మాట్లాడుతూ మా డివిజన్ ప్రజల తరఫునుంచి మేము మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరం నిర్వహించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. కమిటీ సభ్యులు, యూత్ అసోసియేషన్ వారు సాయిరాం హాస్పిటల్ యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసి శ్యామ్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.సిద్దు, బి.మురళీకృష్ణ,సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్,పి.కృష్ణ,ఎం.గిరిధర్, ఎం.నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.



యోగా....ఆత్మరక్షణతో ఆరోగ్యం,ఆత్మవిశ్వాసం





బిజినపల్లి, మన ప్రజాపక్షం:విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని, యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పలువురు నిపుణులు సూచించారు.నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఉ సైన్స్ కళాశాల (అటానమస్) లో శారీరక విద్య, ఆర్ట్స్ విభాగాలు, ఐక్యూఏసీ, పతంజలి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో యోగా, మార్షల్ ఆర్ట్స్‌పై ఒకరోజు జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు.విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, ధైర్యం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడం, యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకునేలా అవగాహన కల్పించడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ ఎంతో అవసరమని అన్నారు. నేటి విద్యార్థులు చదువుతో పాటు యోగా, వ్యాయామం, క్రీడలు, ఆత్మరక్షణ శిక్షణకు కూడా తగిన సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థుల దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించుకోవడానికి యోగా, ధ్యానం, శ్వాసాభ్యాసాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పతంజలి యోగా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాస్పరి శివుడు యోగా నిపుణుడిగా పాల్గొని విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, శ్వాసాభ్యాసాలు, ధ్యాన పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. యోగా వల్ల శరీర ఆరోగ్యంతో పాటు మనస్సుకు ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని, రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని నియంత్రించుకోవడానికి యోగా ఎంతో ఉపయోగకరమని వివరించారు. విద్యార్థులకు పలు ఆసనాలను స్వయంగా ప్రదర్శించి, వాటిని సరైన పద్ధతిలో ఎలా అభ్యసించాలో వివరించారు. నిపుణుడి సూచనల మేరకు విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు, శ్వాసాభ్యాసాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం మార్షల్ ఆర్ట్స్, శక్తి శిక్షణ నిపుణుడు, బ్లాక్ బెల్ట్ చిమ్మిరి అజయ్ మార్షల్ ఆర్ట్స్ నిపుణుడిగా పాల్గొని ఆత్మరక్షణకు సంబంధించిన పలు ప్రాథమిక పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా వ్యవహరించడం, స్వీయ రక్షణ చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, క్రమశిక్షణతో జీవించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆత్మరక్షణ అనేది కేవలం శారీరక బలం మాత్రమే కాదని, సరైన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం, పరిస్థితిని అంచనా వేయడం, ఆత్మవిశ్వాసంతో నిర్ణయం తీసుకోవడం కూడా ముఖ్యమని వివరించారు.ఈ జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో ఆన్‌లైన్ ద్వారా 60 మంది, ప్రత్యక్షంగా 282 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ప్రత్యక్షంగా పాల్గొన్న విద్యార్థులు యోగా, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించడంతో పాటు నిపుణుల సూచనల మేరకు పలు అభ్యాసాల్లో పాల్గొన్నారు. అధ్యాపకులు కూడా విద్యార్థులతో కలిసి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు.వర్క్‌షాప్ సందర్భంగా యోగా ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సును పెంపొందించుకోవచ్చని, మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మరక్షణతో పాటు ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చనే సందేశాన్ని నిపుణులు అందించారు. విద్యార్థుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడంతో పాటు వ్యక్తిగత భద్రత, మానసిక స్థైర్యం, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి డా. వి. శ్రీనివాసులు, కన్వీనర్, డా. కె. సుష్మా, ఐక్యూఏసీ సమన్వయకర్త మరియు ఆర్ట్స్ విభాగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు నాగలింగం, ప్రకాశ్ బాబుతో పాటు కళాశాల అధ్యాపకులు డా. డి. పద్మజ, డా. సి. నాగరాజు, రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.కళాశాల స్థాయిలో నిర్వహించిన ఈ జాతీయస్థాయి వర్క్‌షాప్‌కు అధ్యాపకులు, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన యోగా, మార్షల్ ఆర్ట్స్ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు, పతంజలి సేవా సమితి ప్రతినిధులకు కళాశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

చౌడేశ్వరి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి శంకుస్థాపన

మొరం లారీలకు ప్రత్యేక పూజలు,కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం

డోలు డప్పులతో ఘన స్వాగతం పలికిన యాదవ సంఘం

బిజినపల్లి,మన ప్రజాపక్షం:
బిజినపల్లి మండల కేంద్రంలోని యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ పునర్నిర్మాణ, అభివృద్ధి పనులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ అభివృద్ధి పనులను, మొరం పనులను లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు యాదవ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు డోలు డప్పులు, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభివృద్ధి పనుల కోసం తీసుకువచ్చిన మొరం వాహనాలకు పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఆలయ నిర్మాణ ప్రణాళికను, పునర్నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ బిజినపల్లి చౌడేశ్వరి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని, యాదవ సోదరుల ఆరాధ్య దైవమైన ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగనమోని తిరుపతయ్య, కత్తె ఈశ్వర్, డిప్యూటీ మహేష్ యాదవ్, కేటీ తిరుపతయ్య, మాజీ ఎంపీపీ ఎద్దుల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాజీర్, పండ్ల పాషా, ముక్తార్, చౌడేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, యాదవ కుల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సెంటర్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్,మన ప్రజాపక్షం:అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గేటు సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ రిపేరు కేంద్రాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఉమ్మడి అమ్రాబాద్ మరియు పదర రైతులు ఇబ్బందులు పడకుండా ఈ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ రిపేరు కేంద్రాన్ని ప్రధానంగా ఈ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు.ఈ ఉమ్మడి అమ్రాబాద్ మండలాల్లో రైతులు మీ ప్రాంతంలో సరికొత్త సాంకేతికతో అనుభవాజ్ఞులైన మెకానిక్స్ తో ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ ఉమ్మడి అమ్రాబాద్ మరియు పదరా మండల రైతులు ఇబ్బందులు గురికాకుండా తన సొంత గ్రామంలోని ఈ



ట్రాన్స్ఫార్మర్ రిపేరు కేంద్రాన్ని ప్రారంభించడం సొంత అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ రీవైడింగ్, ఆయిల్ లీకేజీల్ నివారణ బుషింగ్, బ్రీధర్, మరియు కన్జూరేటర్, ట్యాంక్ రిపేర్లు, ప్రధానంగా ఈ ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ కేంద్రంలో చేస్తారని అన్నారు.ప్రజాపాలనలో రైతులకు పెద్దపీట వేస్తూ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందించే విధంగా ప్రభుత్వ ప్రమాణాల ఖచ్చితమైన



టెస్టింగులు ఈ ప్రాధాన్యత నిర్మిత సమయాలలో అత్యవసరంగా సమయాలలో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

అరెస్టుకు కారణాలు తప్పనిసరిగా చెప్పాలి.. సుప్రీంకోర్టు స్పష్టీకరణ

అరెస్టు కారణాలను నిందితుడికి అర్థమయ్యే భాషలో రాతపూర్వకంగా ఇవ్వాలి

రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తే అరెస్టు చట్టబద్ధతపై ప్రభావం పడొచ్చని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 అరెస్టు చేసే సమయంలో నిందితుడికి అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 22(1) అధికరణం ప్రకారం అరెస్టుకు గల కారణాలను తెలుసుకునే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని పేర్కొంది.కేవలం మౌఖికంగా కారణాలను చదివి వినిపించడం సరిపోదని, అరెస్టుకు దారితీసిన కారణాలను వ్యక్తికి అర్థమయ్యే భాషలో రాతపూర్వకంగా అందించాలని కోర్టు తెలిపింది. దీనివల్ల వ్యక్తి తనపై ఉన్న ఆరోపణల స్వభావాన్ని తెలుసుకుని న్యాయ సహాయం పొందడంతో పాటు అరెస్టును చట్టపరంగా సవాలు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది.అరెస్టు కారణాలను తెలియజేయడం పోలీసు ప్రక్రియలో సాధారణ లాంఛనం కాదని, వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన రాజ్యాంగపరమైన రక్షణ అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వ్యక్తికి అర్థం కాని భాషలో సమాచారం అందిస్తే రాజ్యాంగ నిబంధనల ఉద్దేశం నెరవేరదని తెలిపింది.అత్యవసర పరిస్థితుల్లో కొన్ని సందర్భాల్లో తొలుత మౌఖికంగా కారణాలు తెలియజేసే అవకాశం ఉన్నప్పటికీ, అనంతరం నిర్దేశిత విధంగా రాతపూర్వకంగా అందించాల్సిన బాధ్యత ఉంటుందని కోర్టు పేర్కొంది. ఈ నిబంధనలను పాటించకుండా అరెస్టు చేస్తే దాని చట్టబద్ధతతో పాటు తదనంతర నిర్బంధంపైనా ప్రభావం పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది.







ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

బిజినపల్లి, మన ప్రజాపక్షం:
వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బిజినపల్లి మండల కేంద్రంలోని సంతోష్ నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజినపల్లి ఎస్సై శంషుద్దీన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఎస్సై శంషుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది మహేష్, సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు జశ్వంత్ కుమార్, సభ్యులు జానీ, ప్రవీణ్, రాజు, శివ, ప్రశాంత్, ఆది, శివకృష్ణ, మల్లేష్, శివ, వినయ్, సురేష్, మధు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి చెస్ పోటీల్లో మెరిసిన గురుకుల విద్యార్థి రిశ్విక్ యాదవ్

జనగామ, మన ప్రజాపక్షం:
విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. క్రీడలు విద్యార్థులలో ఆలోచనా శక్తిని, ఏకాగ్రతను మరియు నిర్ణయాత్మక సమర్థతను పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.?జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో 'గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో జనగామ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మేకల రిశ్విక్ యాదవ్ ప్రథమ బహుమతి సాధించి సైకిల్‌ను గెలుపొందాడు. విజేత రిశ్విక్ యాదవ్‌కు ఎమ్మెల్యే స్వయంగా బహుమతిని అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గుడాల శ్రీనివాస్, వేణు, శ్రీధర్, ఫౌండేషన్ డైరెక్టర్ కాసాల సంతోష్ కుమార్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మేకల సమ్మయ్య, రాజ్‌కుమార్, రిత్విక్ కుమార్, వర్షిత్ కుమార్, మేకల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నల్ల నర్సింహులు శత జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జనగామ, మన ప్రజాపక్షం:
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నల్ల నర్సింహులు శత జయంతి ఉత్సవాలను అక్టోబర్ 2న జనగామ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నరసింగరావు తెలిపారు.మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో, కటకం నరసింగరావు నేతృత్వంలో అక్టోబర్ 2న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న శత జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు నల్ల నర్సింహులు తెలంగాణ రైతాంగం, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్ల నర్సింహులు కుమార్తె అరుణక్క, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కల్నల్ డాక్టర్ బిక్షపతి, బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎలగందుల కృష్ణ, కన్న పరశురాములు గౌడ్, చంద్రశేఖర్, రవి, రమేష్, బహుజన టీచర్స్ వీర నరసయ్య, పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.అక్టోబర్ 2న నిర్వహించనున్న నల్ల నర్సింహులు శత జయంతి ఉత్సవాల్లో ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన ఆలోచన సాధన సమితి పిలుపునిచ్చింది.

ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణంలోని రెడ్డి స్ట్రీట్ కూరగాయల మార్కెట్ వీధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెడ్డి స్ట్రీట్ యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ సిద్ధి వినాయక స్వామివారి మండపం వద్ద మహిళలతో విశేష కుంకుమ పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు స్థానిక మహిళలు ఈ పూజలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా పూజారులు వేద మంత్రోచ్చారణల నడుమ విఘ్నేశ్వరునికి ప్రత్యేక అర్చనలు, శోభాయమానంగా కుంకుమార్చన పూజలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ కుటుంబ సౌభాగ్యం,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు.పూజా అనంతరం కమిటీ సభ్యులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిభావంతో జరిగేలా సహకరిస్తున్న స్థానికులకు, భక్తులకు యూత్ గణేష్ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



జూనియర్ కళాశాలల్లో అకడమిక్ ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

విద్యార్థులు, అధ్యాపకుల హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకుల హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా ప్రవేశ, నిష్క్రమణ సమయాల్లో తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అకడమిక్ ఫ్రేమ్‌వర్క్, అసెస్‌మెంట్ టూల్ కిట్ లను కళాశాలల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఫిజిక్స్ (భౌతిక శాస్త్రం), కెమిస్ట్రీ(రసాయన శాస్త్రం), మ్యాథ్స్(గణిత శాస్త్రం), బయాలజీ (జీవ శాస్త్రం), జూలజీ (జంతు శాస్త్రం), అకౌంటింగ్ సబ్జెక్టులకు సంబంధించిన అకడమిక్ ఫ్రేమ్‌వర్క్, అసెస్‌మెంట్ టూల్‌కిట్ లను అందించడం జరుగుతుందని తెలిపారు. వాటిని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు అందజేసి, వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం దుస్థితిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?



జనగామ, మన ప్రజాపక్షం:
వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దుస్థితిని ప్రశ్నిస్తూ సందర్శనకు వెళ్లిన మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌పై పోలీసులు వ్యవహరించిన తీరును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఎంజీఎంలో బెడ్లు, ఆంబులెన్స్‌ల కొరత, పైకప్పులు పెచ్చులూడుతున్న దుస్థితిపై ప్రశ్నించిన ప్రజాప్రతినిధిని అడ్డుకుని దాడి చేయడం దారుణమన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకు కడుపులో తన్నడం, గాయపర్చడం ఏ విధమైన ప్రజాస్వామ్య పాలన? అని ప్రశ్నించారు.ఆసుపత్రుల పరిస్థితులను చక్కదిద్దాల్సిన ప్రభుత్వం..ప్రశ్నించే వారిపై పోలీసులతో దాడులు చేయించడం సిగ్గు చేటన్నారు. పోలీసుల అత్యుత్సాహా న్ని వెంటనే అరికట్టి, వినయ్ భాస్కర్‌పై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రజాప్రతినిధుల బాధ్యత..ఆ గొంతును పోలీసు బలంతో అణచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆయుర్వేద వెల్‌నెస్ & యోగా వాక్ నిర్వహణ

ఆయుర్వేదం, యోగా, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి

డీసీపీ రాజ మహేంద్ర నాయక్

జనగామ, మన ప్రజాపక్షం:
11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం, ఉదయం జిల్లాకేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద ఆయుర్వేద వెల్‌నెస్ & యోగా వాక్ ను డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.నెహ్రూ పార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జిల్లా కలెక్టరేట్ వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు ఆరోగ్య పరిరక్షణ, యోగా, ఆయుర్వేదం ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఆయుర్వేదం భారతీయ సనాతన వైద్య విధానమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రకృతి ఆధారిత జీవనశైలి ఎంతో కీలకమని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని, ఆయుర్వేదం సూచించే నివారణాత్మక ఆరోగ్య విధానాలను జీవితంలో అమలు చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అదే విధంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ యోగా, ఆయుర్వేదం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, యోగా, ఆయుర్వేద పద్ధతులను ప్రజలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వాణిశ్రీ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ మమత, డా.సరిత, డీపీఎం కుమార్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఆయుష్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

కార్తీక మాస బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



జనగామ,మన ప్రజాపక్షం:
జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్ గ్రామంలో గల శ్రీ రామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో 2026 కార్తీక మాస బ్రహ్మోత్సవాలు, జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి గొప్ప చరిత్ర, ప్రాశస్త్యం ఉందని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రెండు నెలల ముందుగానే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 24 నుంచి 29 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆలయం చుట్టూ కనీసం ఒక కిలోమీటరు పరిధిలో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించేలా సూక్ష్మ స్థాయిలో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతసారి సుమారు 25 వేల మంది భక్తులు హాజరయ్యారని,



ఈసారి 40 వేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా శుద్ధ తాగునీరు, ముడి నీటి సరఫరా చేయాలన్నారు. అలాగే శాశ్వత టాయిలెట్ బ్లాక్‌లను తగిన నీటి, విద్యుత్ సరఫరాతో నిర్మించాలని సూచించారు.జనగామ–జీడికల్ రహదారి పనులను పూర్తి చేయాలని, ఆలయం ఎదురుగా ఉన్న ఫోర్‌లైన్ రోడ్డులో మీడియన్ అభివృద్ధి, హార్టికల్చర్ శాఖ ద్వారా పచ్చదనం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నుంచి వెళ్లే మూడు కిలోమీటర్ల రహదారి పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ఆలయ కళ్యాణ మండపం సమీపంలోని భూమిలో పచ్చదనం, చిన్నపాటి పార్కును అభివృద్ధి చేయాలని, ఆలయ పరిసరాల్లో లెవలింగ్, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించి, జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి ఆలయ ఖ్యాతిని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా, ఫెన్సింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈఈ పీఆర్ ద్వారా సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, తదితర పనుల అంచనాలను సిద్ధం చేయాలన్నారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో లైటింగ్, డెకరేషన్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బ్రహ్మోత్సవాల కోసం రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. రూట్ మ్యాప్‌కు క్యూఆర్ కోడ్ రూపొందించి జిల్లా, పోలీసు వెబ్‌సైట్లలో ఉంచాలన్నారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.అనంతరం డీసీపీ



మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం సమగ్ర పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. బందోబస్తును పటిష్ఠంగా నిర్వహించి, షీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా మోహరించనున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అనంతరం (30) మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.అంతకుముందు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని వారికి అందించారు.జాతర ప్రధాన తేదీలు...జాతర ప్రారంభం: 23-11-2026 (సోమవారం),కార్తీక పౌర్ణమి: 24-11-2026 (మంగళవారం),ఎదురుకోళ్లు:27-11-2026 (శుక్రవారం),కళ్యాణం: 28-11-2026 (శనివారం),రథోత్సవం: 29-11-2026 (ఆదివారం),జాతర ముగింపు: 05-12-2026 (శనివారం).ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, ఎంపీడీఓ శివశంకర్ రెడ్డి, తహసీల్దార్ ఆండాలు, ఆలయ కమిటీ ఛైర్మన్ మూర్తి, ఈఓ వంశీ, సర్పంచ్, డీఎంహెచ్‌వో వాణిశ్రీ, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి, మిషన్ భగీరథ ఇన్‌ట్రా ఈఈ శ్రీకాంత్, ఈఈ పీఆర్ రవీందర్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల సివిల్ ఆస్పత్రి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

భూపాలపల్లి, మన ప్రజాపక్షం:చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వైద్యా అధికారి డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.చిట్యాల సివిల్ ఆస్పత్రికి చిట్యాల మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రతిరోజూ అనేక మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని, అయితే ఆస్పత్రిలో కనీస సౌకర్యాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివైఎఫ్ఐ నాయకులు తెలిపారు.ముఖ్యంగా ఆస్పత్రిలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, రోగులు, వారి సహాయకులు మరియు ఆస్పత్రికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



గత ఆరు నెలలుగావాటర్ ఫిల్టర్/ఆర్ఓ సౌకర్యం పనిచేయక పోవడంతో ప్రజలు బయట నుండి నీరు తెచ్చుకునే పరిస్థితి ఎదురవుతుంది కాబట్టి వెంటనే నీటి నిల్వ సదుపాయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆస్పత్రులకు పేద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా వస్తారని, వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని డివైఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు.చిట్యాల సివిల్ ఆస్పత్రిలోని సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి తదుపరి కార్యాచరణ చేపడతామని తెలిపారు.

జపాన్ భయపెట్టినా భారత్‌దే విజయం

సనా:ఆసియా క్రీడల్లో మెన్స్ క్రికెట్ పోటీల ఆరంభానికి ముందు వరల్డ్ చాంపియన్ టీమిండియాను పసికూన జపాన్ భయపెట్టింది. స్నేహపూర్వక పోటీ కాస్తా నరాలు తెగే ఉత్కంఠ నడుమ ముగిసింది. ఇరుజట్ల మధ్య మంగళవారం జరిగిన పోరులో ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ సేనను ఓడించినంత పనిచేసినా అనుభవలేమితో పరాభవం వైపు నిలిచింది. వర్షం కారణంగా ఐదు ఓవర్లు మాత్రమే సాధ్యమైన ఆటలో మెన్ ఇన్ బ్లూ నిర్దేశించిన 33 పరుగుల ఛేదనలో జపాన్ 30/3 చేసి పోరాడి ఓడింది.మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా 5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 32 పరుగులే చేయగల్గింది. టాప్-3 బ్యాటర్లు, ప్రపంచ టీ20 ర్యాంకింగ్స్‌లో 1, 2వ స్థానాల్లో ఉన్న ఇషాన్ కిషన్ (3) విఫలమవగా అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. సంజూ శాంసన్ (9)దీ అదే కథ. కానీ కెప్టెన్ శ్రేయస్ (12 బంతుల్లో 16, 1 ఫోర్) రెండంకెల స్కోరు చేశాడు. భారత ఇన్నింగ్స్‌లో రెండంటే రెండే ఫోర్లు నమోదయ్యాయి. స్వల్ప ఛేదనలో జపాన్.. వాషింగ్టన్ (2/13), అక్షర్ పటేల్ (0/7) స్పిన్ మాయతో 30/3కే పరిమితమైంది. జపాన్ సారథి కెండెల్ కడోవాకి (12), బెంజిమిన్ (9) గెలుపు కోసం పోరాడినా సఫలం కాలేకపోయారు.1 టీ20ల్లో భారత్‌కు ఇది 200వ విజయం. 2006లో సౌతాఫ్రికాపై మొదటి విజయం నమోదుచేసిన మెన్ ఇన్ బ్లూ.. ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది.







సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాల పంపిణీ.. హౌసింగ్‌పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

కల్వకుర్తి, మన ప్రజాపక్షం:
కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని తమ నివాసంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు మరియు ఎల్ఓసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన సహాయాన్ని సకాలంలో అందేలా సంబంధిత నాయకులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో హౌసింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై హౌసింగ్ శాఖ అధికారులు, ఏఈలు మరియు ఎంపీడీఓలతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా సహాయం అందేలా పెండింగ్‌లో ఉన్న అంశాలు, మంజూరైన ఇళ్లు, నిర్మాణ దశలు తదితర వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈలు హరి,సురేష్,ఎంపీడీఓలు సీత, గీత, సుజాత, సులోచన, జయరాం, విజయలక్ష్మి, శంకర్, మున్సిపల్ కమిషనర్లు మహమూద్, రాఘవేందర్ రెడ్డి, హౌసింగ్ ఏఈలు హరి, సురేష్, కేదార్‌నాథ్, పల్లవి, శాలిని, చక్రి, పృథ్వీరాజ్, క్రాంతి,మున్సిపాలిటీల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

‘ఇరాన్‌ను నాశనం చేసేయాలా?’.. ఐరాస వేదికగా ట్రంప్ సంచలన హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేసే అవకాశం ఉందంటూ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో మంగళవారం ప్రసంగించిన ట్రంప్.. ఇరాన్‌కు రెండు మార్గాలే ఉన్నాయని అన్నారు. అమెరికాతో ఒప్పందం చేసుకుని దేశాన్ని తిరిగి నిర్మించుకోవడం లేదా మరిన్న సైనిక చర్యలను ఎదుర్కోవడమని పేర్కొన్నారు.“నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? వారికి మళ్లీ ప్రాణాలతో బయటపడే అవకాశం లేకుండా చేయాలా?” అని ట్రంప్ ప్రశ్నించారు. అయితే అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ కూడా అమెరికా ఎన్నికల ఫలితాల కోసం వేచి చూస్తోందని చెప్పారు.ఇరాన్‌కు అణ్వాయుధం దక్కకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడులు ఆపే వరకు, అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టే వరకు, ఉగ్రవాదానికి మద్దతు నిలిపే వరకు ఆ దేశాన్ని పూర్తిగా ఆర్థికంగా ఒంటరిగా చేయాలని ఇతర దేశాలను కోరారు.ఇరాన్‌తో జరిగిన ఘర్షణల్లో తమ సైనిక చర్యలు ఆ దేశ నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలు, క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే అమెరికా వద్ద ఆయుధాల కొరత లేదని చెప్పారు. కొత్తగా 18 ఆయుధాల తయారీ కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.గాజా యుద్ధంపైనా ట్రంప్ మాట్లాడారు. యుద్ధాన్ని ముగించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, బందీల విడుదలకు కృషి చేసిందని చెప్పారు. తన 20 పాయింట్ల గాజా శాంతి ప్రణాళికకు ఐరాస భద్రతా మండలి మద్దతు తెలిపిందని పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా యుద్ధంపైనా ట్రంప్ స్పందించారు. ఇరు దేశాల నేతలతో అమెరికా సన్నిహితంగా చర్చలు జరుపుతోందని.. ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా విమర్శలు చేసిన ట్రంప్.. కృత్రిమ మేధ నియంత్రణకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయత్నాలను కూడా వ్యతిరేకించారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు

మహబూబ్ నగర్, మన ప్రజాపక్షం:మహబూబ్‌నగర్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం రేపు జరగనున్న నేపథ్యంలో శోభాయాత్రలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు.పిస్తా హౌస్ కూడలి వద్ద ఎడమవైపు తీసుకొని భూత్పూర్ రోడ్డులోకి వెళ్లి, కొత్త బైపాస్ వద్ద కుడివైపు మళ్లి, పాలమూరు యూనివర్సిటీ సమీపంలోని ఫ్లైఓవర్ దిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి.పిస్తా హౌస్ కూడలి వద్ద ఎడమవైపు తీసుకొని భూత్పూర్ రోడ్డులోకి వెళ్లి, కొత్త బైపాస్ వద్ద కుడివైపు మళ్లి, పాలమూరు యూనివర్సిటీ మీదుగా కోయిలకొండ ఎక్స్ రోడ్ వద్ద ఎడమవైపు మళ్లి చించోలి వైపు వెళ్లాలి.భూత్పూర్ నుండి పంచవటి స్కూల్ కూడలి నుండి ఎడమకు తీసుకొని పాలమూరు యూనివర్సిటీ దగ్గర ఫ్లై ఓవర్ దిగి రాయచూరు వెళ్ళాలి అలాగే చించోలి వైపు వెళ్ళే వారు పాలమూరు



యూనివర్సిటీ దగ్గర ఫ్లై ఓవర్ మీదుగా వెళ్ళి కోయిలకొండ ఎక్స్ రోడ్ వద్ద ఎడమవైపు మళ్లి చించోలి వైపు వెళ్లాలి.గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా క్లాక్ టవర్ కూడలి పరిసర ప్రాంతంలో అన్ని వైపుల నుంచి వచ్చే సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుంది. కేవలం గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించే వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఇతర ఎలాంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనదారులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలిరానున్నందున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పోలీస్ శాఖ సూచనలు మరియు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు. శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ, పోలీసులకు సహకరించాలని, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ డి.జానకి విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించడం ద్వారా గణేష్ నిమజ్జనాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి గణేష్ నిమజ్జనం

ఏర్పాట్లపై సూచనలు చేసి జిల్లా ఎస్పీ డి.జానకి

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి - నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జడ్చర్ల, మన ప్రజాపక్షం:జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరు, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. గతంలో ఇచ్చిన సూచనల అమలు పరిస్థితిని కూడా పరిశీలించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకొని దర్యాప్తును వేగవంతం చేయాలని, సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాలు, నిందితుల గుర్తింపు, చార్జ్‌షీట్ దాఖలు తదితర ప్రక్రియలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు. పిటిషన్లపై కూడా సత్వర విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని సూచించారు.
వినాయక నిమజ్జనం సందర్భంగా పటిష్ట బందోబస్తు
వినాయక నిమజ్జనం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమం జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన శోభాయాత్ర రూట్లను ముందుగానే పరిశీలించి, కీలక కూడళ్లలో పోలీసు



సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్రలు క్రమబద్ధంగా సాగేలా చూడాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగిన భద్రతా చర్యలు, లైటింగ్, బారికేడింగ్, క్రేన్ తదితర ఏర్పాట్లను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం, ప్రమాదకరమైన విద్యుత్ వైరింగ్ మరియు నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు తావులేకుండా పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.జడ్చర్ల పట్టణ పరిధిలో నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు పెంచాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలలు, వృద్ధుల ఫిర్యాదులపై సున్నితంగా స్పందించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి 1930 హెల్ప్‌లైన్పై ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ప్రజల భద్రత, నేర నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్శనలో జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

యాదాద్రి విద్యుత్ కేంద్రంపై

హరీశ్‌రావు సంచలన ఆరోపణలు!

జీ10, జీ11 బొగ్గు కావాల్సి ఉండగా జీ13, జీ14 వాడుతున్నారు: హరీశ్‌రావు

బొగ్గు నిల్వలు, విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి

సెప్టెంబర్ 22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : హైదరాబాద్, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు జీ10, జీ11 నాణ్యత కలిగిన బొగ్గు అవసరమని, అయితే జీ13, జీ14 నాణ్యత బొగ్గును వినియోగిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన పలు ఆరోపణలను ఇతర వర్గాల నుంచి స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది.యాదాద్రి విద్యుత్ కేంద్రం పూర్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లు కాగా, ప్రస్తుతం ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. యాదాద్రి బొగ్గు వినియోగంలో నాణ్యతకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని, గతంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటాయని చెప్పిన నేపథ్యంలో ఇప్పుడు కొరత ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం వివరించాలని ప్రశ్నించారు. ఈ



అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు పోలీసులు అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు.కొత్తగూడెంలో 800 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఎన్‌టీపీసీ ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రతిపాదన ఉందని, తొలి విడతగా 800 మెగావాట్ల కేంద్రం ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన ప్రశ్నించారు.రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. సింగరేణి ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అంశాల్లో రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో తగినంత బొగ్గు నిల్వలు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, విద్యుత్ సరఫరా పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగునీటి అంశంపైనా హరీశ్‌రావు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను బేసిన్‌కు సంబంధం లేని ప్రాంతాలకు తరలిస్తోందని, తెలంగాణలోని ప్రాజెక్టులకు మాత్రం తగిన నీటి లభ్యత లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఒత్తిడి కారణంగానే రాష్ట్ర మంత్రులు కర్ణాటకకు వెళ్లి నీటి అంశాలపై చర్చలు జరుపుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. విద్యుత్, సాగునీటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని హరీశ్‌రావు కోరారు.

మన బంగారం

హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సత్తాచాటడంతో ఆసియా క్రీడల తాజా ఎడిషన్‌లో భారత్ స్వర్ణ కాంక్ష తీరింది. తొలి రెండ్రోజుల పాటు షూటర్లు రజత మెరుపులు మెరిపించగా.. ఒకరిద్దరు పసిడికి చేరువగా వచ్చినా దక్కని బంగారం.. అమ్మాయిల ఆటకు ఫిదా అయి వారి చెంతకు చేరింది. రెండు రోజులూ పతక గురి పెట్టిన షూటర్లకు మూడో రోజు నిరాశే ఎదురైంది. వుషూతో పాటు బ్యాడ్మింటన్‌లో అబ్బాయిల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా అమ్మాయిలు క్వార్టర్స్‌లోనే నిష్క్రమించారు. హాకీలో భారత జైత్రయాత్ర కొనసాగుతుండగా టేబుల్ టెన్నిస్ జట్ల కథ క్వార్టర్స్‌లోనే ముగిసింది.నగోయా: భారత మహిళల క్రికెట్ జట్టు ఆసియా క్రీడల్లో దేశానికి తొలి పసిడి పతకాన్ని అందించింది. గత ఎడిషన్‌లోనూ స్వర్ణం గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన మరోసారి అదే ప్రదర్శనను పునరావృతం చేస్తూ ఫైనల్‌లో శ్రీలంకపై భారీ విజయం సాధించి వరుసగా రెండో పసిడి పతకాన్ని ముద్దాడింది. నిషిన్ వేదికగా జరిగిన ఫైనల్‌లో ఉమెన్ ఇన్ బ్లూ.. 147 పరుగుల తేడాతో లంకను ఓడించి ఆసియాడ్‌లో తమకు తిరుగులేదని మరోసారి నిరూపించింది. లంకకు రజతం దక్కగా కాంస్యం కోసం జరిగిన పోరులో పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌పై 31 పరుగుల తేడాతో గెలిచి పతకాన్ని నెగ్గింది.



మగ శిశువులు జన్మిస్తే తల్లులకు ఎందుకు కష్టం ఎక్కువగా ఉంటుంది.. సైంటిస్టుల అధ్యయనం..

ప్రసవం సమయంలో తల్లులు ఎదుర్కొనే నొప్పి, ఇబ్బందులకు ఇప్పటివరకు మానవ పరిణామ క్రమంలో జరిగిన శారీరక మార్పులనే ప్రధాన కారణంగా శాస్త్రవేత్తలు భావిస్తూ వచ్చారు. అయితే తాజా అధ్యయనం ప్రకారం.. పుట్టబోయే శిశువు లింగం కూడా ప్రసవం క్లిష్టతపై కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా మగ శిశువులు ఆడ శిశువులతో పోలిస్తే పుట్టుక సమయంలో ఎక్కువ బరువుతో ఉండే అవకాశం ఉండడంతో, ప్రసవ సమయంలో తల్లికి అదనపు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు. దీనిని కాస్టో సన్ హైపోథిసిస్ గా పేర్కొన్నారు. అమెరికన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన, ప్రసవం ఎందుకు క్లిష్టంగా ఉంటుందనే అంశంపై కొత్త కోణాన్ని ముందుకు తెచ్చింది.



క్లిష్టంగా మారిన ప్రసవం..

మానవులు రెండు కాళ్లపై నడవడం ప్రారంభించిన పరిణామ క్రమంలో శ్రోణి భాగం నడకకు అనుకూలంగా కొంత సన్నగా మారింది. అదే సమయంలో మెదడు పరిమాణం పెరగడంతో శిశువుల తలలు కూడా పెద్దవయ్యాయి. ఫలితంగా పెద్ద తల ఉన్న శిశువు సన్నని జనన మార్గం గుండా బయటకు రావాల్సి రావడం ప్రసవాన్ని క్లిష్టంగా మార్చింది. ప్రసవ సమయంలో శిశువు ఒక నిర్దిష్టంగా తిరుగుతూ జనన మార్గం గుండా బయటకు రావాల్సి ఉంటుందని గత పరిశోధనలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి క్లిష్ట ప్రసవాలు మనుషుల్లో మాత్రమే కాకుండా ఇతర క్షీరదాల్లోనూ కనిపిస్తున్నాయని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీంతో శిశువు లింగం కూడా ప్రసవ సమస్యల్లో పాత్ర పోషిస్తుందా అనే ప్రశ్నపై పరిశోధకులు దృష్టి సారించారు.

క్షీరద జాతుల్లోనూ..

11 క్షీరద వర్గాలకు చెందిన 140 రకాల జంతువుల్లో పుట్టినప్పుడు మగ, ఆడ శిశువుల బరువులను పరిశోధకులు పరిశీలించారు. చాలా జాతుల్లో మగ పిల్లలు ఆడ పిల్లల కంటే ఎక్కువ బరువుతో జన్మిస్తున్నట్లు గుర్తించారు. దీనివల్ల జనన మార్గం, శిశువు పరిమాణం మధ్య సరిపోకపోవడం, ప్రసవం ఎక్కువసేపు కొనసాగడం వంటి సమస్యల ముప్పు పెరుగుతుందని తెలిపారు. మనుషుల్లోనూ దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. నేపాల్‌లో మగ శిశువులకు జన్మనిచ్చే తల్లుల్లో ప్రసవం అడ్డంకులతో సాగించే అవకాశం 18 శాతం ఎక్కువగా ఉన్నట్లు గత పరిశోధనల్లో గుర్తించారు. భారత్‌లోనూ మగ శిశువులను మోసే గర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం జరిగే అవకాశం 3 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు.

మగ శిశువుకు ఎక్కువ శక్తి..

పరిణామ క్రమంలో తల్లి శరీరం మగ శిశువుల పెరుగుదలకు ఎక్కువ శక్తిని కేటాయించడం వల్ల వారు పుట్టుకకు ముందే పెద్దగా ఎదిగే అవకాశం ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. పెద్దగా ఎదిగిన మగ పిల్లలు భవిష్యత్తులో ఎక్కువ సంతానాన్ని కలిగించే సామర్థ్యాన్ని పొందడం ద్వారా పరిణామ పరంగా ప్రయోజనం పొందవచ్చని అంచనా. అయితే దానికి ప్రతిఫలంగా ప్రసవ సమయంలో తల్లికి, శిశువుకు కొన్ని అదనపు ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని అధ్యయనం సూచిస్తోంది. అయితే మగ శిశువు పుట్టడం సహజంగానే ప్రమాదకరమని దీని అర్థం కాదు. తల్లి ఆరోగ్యం, పోషకాహారం, శ్రోణి పరిమాణం, శిశువు ఉన్న స్థానం, వైద్య సేవలు వంటి అనేక అంశాలు ప్రసవ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. కాబట్టి శిశువు లింగాన్ని ఒక్కటే ప్రసవ సమస్యలకు కారణంగా పరిగణించలేమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.

చిన్నారులకు హెచ్1ఎన్1 వస్తే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..?

సాధారణంగా హెచ్1ఎన్1 ఇన్‌ఫ్లుయెంజా శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, శ్వాసకు సంబంధించిన సమస్యలు ఈ ఇన్‌ఫెక్షన్‌లో సాధారణంగా కనిపించే లక్షణాలు. అయితే ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా మారిన కొన్ని అరుదైన సందర్భాల్లో మెదడు, నాడీ వ్యవస్థపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా పిల్లల్లో తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు మెదడులో వాపు, మూర్ఛలు, స్పృహలో మార్పులు వంటి నాడీ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అయితే హెచ్1ఎన్1 వల్ల నేరుగా మెదడులో రక్తస్రావం జరగడం సాధారణమైన లేదా తరచూ కనిపించే సమస్య కాదు.

లక్షణాలు ఎలా ఉంటాయి..

తీవ్రమైన హెచ్1ఎన్1 ఇన్‌ఫెక్షన్ సమయంలో శరీరంలో అధిక వాపు, ఎక్కువ జ్వరం, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం, రక్తం గడ్డకట్టే విధానంలో మార్పులు వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇవి మెదడు, దాని రక్తనాళాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కొన్ని అరుదైన పరిస్థితుల్లో మెదడులో వాపు లేదా వాపుతో సంబంధం ఉన్న రక్తనాళాల నష్టం కారణంగా రక్తస్రావం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడులో వాపును ఎన్‌సెఫలైటిస్‌గా పేర్కొంటారు. దీనివల్ల అయోమయం, ప్రవర్తనలో మార్పులు, మూర్ఛలు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే హెచ్1ఎన్1 సోకిన ప్రతి చిన్నారికి ఇలాంటి సమస్యలు వస్తాయని భావించాల్సిన అవసరం లేదు.

పరిస్థితి తీవ్రం అయితే..

పిల్లల్లో హెచ్1ఎన్1 సమయంలో తీవ్రమైన లేదా అసాధారణ లక్షణాలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదు. తీవ్రమైన తలనొప్పి, పదేపదే వాంతులు, అయోమయం, ఎక్కువగా నిద్రపోవడం లేదా నిద్రలేపడం కష్టంగా ఉండడం, ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు, మూర్ఛలు, నడవడంలో లేదా సమతుల్యతలో ఇబ్బంది, చేయి లేదా కాలు బలహీనపడడం, స్పృహ కోల్పోవడం, చూపు లేదా మాటలో ఆకస్మిక మార్పులు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. ఇలాంటి లక్షణాలు కనిపించాయని మాత్రమే మెదడులో రక్తస్రావం జరిగిందని నిర్ధారించలేం. అయితే అవి ఇతర తీవ్రమైన సమస్యలకు సంకేతాలు అవుతాయి. కాబట్టి ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించడం అవసరం.

యాంటీ వైరల్ మందులతో చికిత్స..

హెచ్1ఎన్1లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన లేదా తగ్గని జ్వరం, పెదవులు నీలంగా మారడం, శరీరంలో నీరు తగ్గడం, విపరీతమైన నీరసం వంటి లక్షణాలు కూడా తీవ్రతకు సంకేతాలుగా ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ తీవ్రమైనప్పుడు వైద్యులు పరిస్థితిని బట్టి యాంటీవైరల్ మందులు సూచిస్తారు. నాడీ సంబంధిత లక్షణాలు ఉంటే రక్త పరీక్షలు, ఆక్సిజన్ స్థాయిలు, రక్తం గడ్డకట్టే విధానం వంటి అంశాలను పరిశీలించడంతోపాటు అవసరాన్ని బట్టి సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ వంటి మెదడు పరీక్షలు చేస్తారు. హెచ్1ఎన్1 ఉన్న ప్రతి చిన్నారికి మెదడులో సమస్యలు వస్తాయని భయపడాల్సిన అవసరం లేదు. అయితే తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సమయంలో అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం కీలకం.



జీవగడియారం అంటే ఏమిటి.. ఇది సరిగ్గా పనిచేయకపోతే ఏమవుతుంది..?

మన శరీరంలో నిద్ర, మెళకువ సమయాలను మాత్రమే కాకుండా హార్మోన్ల విడుదల, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక స్థితి వంటి అనేక అంశాలను నియంత్రించే అంతర్గత జీవ గడియారం ఉంటుంది. మెదడులోని చిన్న భాగం వెలుతురు, చీకటి సమాచారాన్ని గుర్తించి శరీర రోజువారీ కార్యకలాపాలను ఒక క్రమంలో నడిపిస్తుంది. ఈ సహజ రిథమ్ క్రమం తప్పితే దాని ప్రభావం కేవలం నిద్రపైనే కాకుండా మెదడు పనితీరుపైనా పడుతుంది. నిద్ర వేళలు తరచూ మారడం, రాత్రివేళల్లో ఫోన్ చూడడం, రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం, సుదీర్ఘ ప్రయాణాలు చేయడం వంటి కారణాలు శరీర జీవ గడియారాన్ని గాడి తప్పిస్తాయి.

సరిగ్గా పనిచేయకపోతే..

జీవ గడియారం సరిగ్గా పనిచేయకపోతే ముందుగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం కనిపిస్తుంది. ఎంతసేపు నిద్రపోయినా మెదడుపై మబ్బులా అనిపించడం, సాధారణంగా గుర్తుండే విషయాలను మర్చిపోవడం, పనిపై దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీనితోపాటు చిరాకు, ఆందోళన, మానసికంగా ఉత్సాహం తగ్గడం వంటి మార్పులు కూడా కనిపిస్తాయి. శరీర జీవ గడియారం దెబ్బతినడం వల్ల భావోద్వేగాలను నియంత్రించే మెదడు భాగాల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా నిద్రకు అంతరాయం కలిగితే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు తగ్గే ప్రమాదం కూడా ఉంటుంది.

ఒకే సమయానికి నిద్ర లేవాలి..

జీవ గడియారాన్ని సరిచేసుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రలేవడం ముఖ్యమైన అలవాటుగా పేర్కొంటున్నారు. వారాంతాల్లో కూడా ఎక్కువసేపు నిద్రపోయి సమయాన్ని మార్చకుండా ఒకే విధమైన షెడ్యూల్‌ను పాటించడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత కొద్దిసేపు సహజమైన సూర్యకాంతిలో



ఉండడం శరీర గడియారానికి రోజును గుర్తించేందుకు సహాయపడుతుంది. రాత్రి సమయంలో కాంతిని తగ్గించడం, పడుకునే ముందు తెరలను చూడడం తగ్గించడం, కెఫీన్‌ను రోజులో ముందుగానే తీసుకోవడం, భోజన సమయాలను సాధ్యమైనంత వరకు ఒకే విధంగా ఉంచడం, బయట కొంత శారీరక చురుకుదనం ఉండేలా చూసుకోవడం వంటివిఎంతగానో ఉపయోగపడతాయి.

మెగ్నిషియం క్రీములు వాడొచ్చా..

ప్రస్తుతం నిద్ర కోసం మెగ్నిషియం కలిగిన పాదాల క్రీములు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, జీవ గడియారాన్ని క్రమబద్ధం చేసుకోవడంపైనే దృష్టి సారించాలి. నిద్ర, మెళకువ సమయాలను క్రమంలోకి తీసుకురావడం, వెలుతురు-చీకటి సహజ చక్రానికి అనుగుణంగా జీవించడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఈ మార్పులు చేసినప్పటికీ ఏకాగ్రత తగ్గడం, మానసిక స్థితి సరిగా లేకపోవడం లేదా నిద్రపోయినా అలసట కొనసాగడం వంటి సమస్యలు ఉంటే వాటిని సాధారణ అలసటగా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. ఇలాంటి లక్షణాలు నిద్రకు సంబంధించిన ఇతర సమస్యలకు సంకేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.

రోజూ మధ్యాహ్నం వరకు నిద్రిస్తున్నారా.. అయితే జాగ్రత్త.. హెచ్చరిస్తున్న నిపుణులు..

ఈ రోజుల్లో చాలామంది యువత రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండడం,



మధ్యాహ్నం వరకు నిద్రపోవడం, సాయంత్రం లేదా రాత్రి వ్యాయామం చేయడం వంటి జీవనశైలికి అలవాటు పడుతున్నారు. బయటకు చూస్తే ఇది సాధారణ అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడియారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది.

కార్యకలాపాలపై ప్రభావం..

ప్రతిరోజూ మధ్యాహ్నం నిద్రలేచే అలవాటు ఉంటే శరీరం ఆ సమయాన్నే ఉదయంగా భావించే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయడం సమస్యను మరింత పెంచుతాయి. వ్యాయామం వల్ల శరీర ఉష్ణోగ్రత, చురుకుదనం పెరుగుతాయి. నిద్రకు కొద్ది గంటల ముందు తీవ్రమైన వ్యాయామం చేస్తే శరీరం వెంటనే విశ్రాంతి స్థితిలోకి



వెళ్లలేదు. దీంతో నిద్ర ఆలస్యమై, మరుసటి రోజు మేల్కొనే సమయం కూడా వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ చక్రం కొనసాగితే ఏకాగ్రత తగ్గడం, సంభాషణల సమయంలో దృష్టి నిలపలేకపోవడం, చదివిన విషయాన్ని సరిగ్గా గ్రహించలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి.

రోజువారీ అలవాట్లను మార్చాలి..

ఈ పరిస్థితిని సరిచేసుకోవడానికి జీవ గడియారానికి అనుగుణంగా రోజువారీ అలవాట్లను మార్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత మొదటి గంట లేదా రెండు గంటల్లో సహజమైన పగటి వెలుతురులో కొంత సమయం గడపడం శరీర గడియారాన్ని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. వీలైనంత వరకు వ్యాయామాన్ని రోజులో ముందుగానే పూర్తి చేయడం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తీవ్రమైన వ్యాయామాన్ని ముగించడం మంచిది. రాత్రి సమయం దగ్గరపడే కొద్దీ కాంతిని తగ్గించడం, ఫోన్ వినియోగాన్ని తగ్గించడం, అధిక ఉద్దీపన కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండడం కూడా నిద్రకు శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి.

ఈ లక్షణాలు కనిపిస్తే..

సమయానికి నిద్రపోయే ప్రయత్నం చేసినప్పటికీ ఏకాగ్రత లోపించడం, మానసిక స్థితి తగ్గడం లేదా నిరంతరం అలసటగా అనిపించడం కొనసాగితే దాన్ని సాధారణ జీవనశైలిలో భాగంగా నిర్లక్ష్యం చేయకూడదు. శరీర గడియారం సరిగా పనిచేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణం అవుతుంది. ముఖ్యంగా యువతలో నిద్ర, వ్యాయామం, పగటి వెలుతురు వంటి అంశాలకు సరైన సమయాన్ని కేటాయించడం మెదడు పనితీరుకు ఉపయోగపడుతుంది. పగలు--రాత్రి సహజ క్రమానికి శరీర గడియారాన్ని అనుసంధానం చేయడం ఏకాగ్రత, మానసిక ఆరోగ్యం, దీర్ఘకాలిక మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకంగా మారతాయని నిపుణులు చెబుతున్నారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా 'కమిటీ కుర్రోళ్లు' టీమ్‌కు జాతీయ అవార్డు.. నిహారిక కొణిదెల భావోద్వేగం!

'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మరో అరుదైన గౌరవం దక్కింది. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఈ సినిమా టీమ్ అవార్డును అందుకుంది. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో జరిగిన ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు పురస్కారాలు అందజేశారు.'కమిటీ కుర్రోళ్లు' నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీ, మేకప్ ఆర్టిస్ట్ రవి కుమార్ పసుపులేటి రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా పింక్ ఎలిఫెంట్ టీమ్ ఆనందం వ్యక్తం చేసింది. అవార్డు అందుకున్న క్షణాలను సోషల్ మీడియాలో పంచుకుంటూ.. ఇది తమ టీమ్‌కు గర్వకారణమైన, భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొంది.ఇక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలో పలువురు ప్రముఖులు అవార్డులు అందుకున్నారు. ఉత్తమ నటులుగా మమ్ముట్టి ('భ్రమయుగం'), కార్తిక్ ఆర్యన్ ('చందూ ఛాంపియన్') పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ నటిగా యామీ గౌతమ్ ('ఆర్టికల్ 370') అవార్డు దక్కించుకున్నారు.దిగ్గజ నటుడు అనంత్ నాగ్‌కు ప్రతిష్ఠాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును ప్రదానం చేశారు. 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా పురస్కారం అందుకుంది. దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాత అశ్వినీదత్ ఈ అవార్డును స్వీకరించారు.'పుష్ప 2' చిత్రంతో ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా సుకుమార్ అవార్డు అందుకున్నారు. 'కెప్టెన్ మిల్లర్'తో ధనుష్‌కు స్పెషల్ మెన్షన్ దక్కింది. 'పుష్ప 2'కు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్లుగా దీపాలి నూర్, సీతల్ శర్మ పురస్కారాలు అందుకున్నారు.



జపాన్‌తో మ్యాచ్ తర్వాత శ్రేయస్ అయ్యర్ షాకింగ్ కామెంట్స్



జపాన్‌తో మ్యాచ్ కోసం తాము సుదీర్ఘ ప్రయాణం చేశామని, చివరకు స్టేడియానికి చేరుకోవడానికి ఏకంగా మూడు గంటలు పట్టిందని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చెప్పాడు. ఐదు ఓవర్ల మ్యాచ్ అయినా ఆడే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నాడు. భారత్, జపాన్ మధ్య దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ మ్యాచ్ నిర్వహించడం ప్రత్యేకమని పేర్కొన్నాడు. వర్షం కారణంగా మ్యాచ్ ఐదు ఓవర్లకే పరిమితమైనా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారని చెప్పాడు.జపాన్ జట్టు ఆటతీరుపై అయ్యర్ ప్రశంసలు కురిపించాడు. ఆ జట్టు చూపించిన పోరాట పటిమ అద్భుతంగా ఉందని అన్నాడు. "జపాన్ జట్టు చూపించిన వైఖరి అద్భుతం. వాళ్లు సరైన దారిలోనే వెళ్తున్నారు" అని పేర్కొన్నాడు. సానోలోని కఠినమైన పిచ్‌పై ఆడటం తమకు కూడా మంచి ప్రాక్టీస్‌గా ఉపయోగపడిందని చెప్పాడు"బంతి బాగా తిరుగుతోంది. వేగంలోనూ మార్పులు ఉన్నాయి. బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా అనిపించింది. అందుకే సింగిల్స్, డబుల్స్‌పై దృష్టిపెట్టా. ప్రతి బంతిని దాని మెరిట్ ప్రకారం ఆడాలని నిర్ణయించుకున్నా" అని అయ్యర్ వివరించాడు.ఐదు ఓవర్ల మ్యాచ్‌లో ఏ క్షణంలోనైనా పరిస్థితులు మారిపోతాయని అయ్యర్ అన్నాడు. బాధ్యత పెరిగినప్పుడు ఒత్తిడి కూడా ఉంటుందని, అయితే తాను ఒత్తిడిని ఆస్వాదిస్తానని చెప్పాడు. ముందుగా ఒక్కో అడుగు చొప్పున ముందుకెళ్లాలని, ఆసియా క్రీడల వేదికకు వెళ్లిన తర్వాత అక్కడి పరిస్థితులను అంచనా వేసి తమ వ్యూహాలను నిర్ణయించుకుంటామని పేర్కొన్నాడు.భారత్, జపాన్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా ఐదు ఓవర్లకు కుదించబడింది. తొలుత భారత్ 32/4 పరుగులు చేయగా.. జపాన్ 30/3 వద్ద నిలిచింది. దీంతో భారత్ రెండు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అయ్యర్ 12 బంతుల్లో 16 పరుగులతో భారత తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

టీమిండియాతో ఓడినా గర్వంగా ఉంది.. ప్రపంచ అత్యుత్తమ జట్టుకు చెమటలు పట్టించాం: జపాన్ కెప్టెన్

చారిత్రక టీ20 మ్యాచ్‌లో పసికూన జపాన్ చేతిలో టీమిండియాకు అనూహ్య పరాభవం త్రుటిలో తప్పింది. సానో అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ అద్భుత పోరాట పటిమ కనబరిచింది. చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో భారత్ కేవలం 2 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. ఈ విజయంతో భారత్ తన 200వ టీ20 గెలుపును (సూపర్ ఓవర్‌లతో కలిపి) నమోదు చేసుకుంది.మ్యాచ్ అనంతరం జపాన్ కెప్టెన్ కెండెల్ కడోవాకి-ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని అన్నాడు. "ఇంత దగ్గరగా వచ్చి ఓడిపోవడం కాస్త ఎక్కువ బాధ కలిగిస్తుంది. అయినప్పటికీ, నా అభిప్రాయంలో ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టును చివరి బంతి వరకు తీసుకురావడం చాలా ప్రత్యేకమైన విషయం. మా జట్టు ప్రదర్శన పట్ల గర్వపడుతున్నాను" అని తెలిపాడు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జపాన్ క్రికెట్ పురోగతిని ప్రశంసించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పాడు.ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌ను జపాన్ బౌలర్లు 32 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 33 పరుగుల లక్ష్య ఛేదనలో 'ఏదైనా సాధ్యమే' అనే నమ్మకంతో బరిలోకి దిగామని కెప్టెన్ ఫ్లెమింగ్ అన్నాడు. అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్ వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లను ఎదుర్కోవడం సవాల్‌గా నిలిచిందని, అయినా చివరి వరకు పోరాడామని పేర్కొన్నాడు. ముఖ్యంగా 17 ఏళ్ల యువ బౌలర్ చార్లీ హింజే 17 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టడంపై ప్రశంసలు కురిపించాడు.ఈ మ్యాచ్ నిర్వహణకు సహకరించిన టైటిల్ స్పాన్సర్ సుజుకి, బీసీసీఐ, జపాన్ క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. వాలంటీర్లు, గ్రౌండ్ సిబ్బంది రాత్రంతా శ్రమించి మ్యాచ్‌కు మైదానాన్ని సిద్ధం చేశారని గుర్తు చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని, తదుపరి మ్యాచ్‌లలో గెలిచి ఆసియా క్రీడల్లో నాకౌట్ దశకు చేరుకోవడమే తమ లక్ష్యమని ఫ్లెమింగ్ ధీమా వ్యక్తం చేశాడు.



SPORTS

ఆసియా క్రీడల్లో మహిళా క్రికెట్ జట్టుకు స్వర్ణం.. ప్రధాని మోదీ ట్వీట్



ఆసియా క్రీడలు-2026లో భారత్ స్వర్ణ పతకాల ఖాతాను ఘనంగా ప్రారంభించింది. భారత మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి, ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. ఫైనల్ పోరులో శ్రీలంకను 147 పరుగుల భారీ తేడాతో ఓడించి, వరుసగా రెండోసారి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా టోర్నీ ఆద్యంతం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత క్రికెట్‌కు ఇదొక అద్భుతమైన విజయం. మన క్రీడాకారిణులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడం అభినందనీయం. వారి ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సమష్టి కృషి అమోఘం. ఈ విజయంతో దేశం గర్విస్తోంది. మీరు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు" అని మోదీ ప్రశంసించారు. మరోవైపు ఆసియా క్రీడల్లో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎంఎంఏ విభాగంలో పతకం సాధించిన సుచికా తరియల్‌ను కూడా ప్రధానమంత్రి అభినందించారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం భారత జట్టును అభినందించారు. ఈ విజయం చరిత్రలో నిలిచిపోతుందని, రాబోయే తరాలకు, ముఖ్యంగా దేశంలోని యువతకు ఇది గొప్ప స్ఫూర్తిదాయకమని కొనియాడారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ స్పందిస్తూ, షఫాలీ వర్మ, స్మృతి మంధానల అద్భుత భాగస్వామ్యాన్ని, బౌలర్ల ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ చారిత్రక విజయంతో భారత మహిళా జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.